# కరక్కాయముక్క అరక్కాయముక్క

శ్రీశ్రీ
రాసిన కథ



ఇవాళ బస్సులో ఒక దొంగ నా జే కొట్టేశాడు. ఛ ఛ! అందుకే అందరు అంటారు, నాకు కథ రాయడం చేతకాదని పద్యాలూ, పాటలూ ఆఖరికి వచన గీతాల్ రాసుకోకుండా నేనేమిటి కథారచనకి పూ కోవడ మేమిటి? అన్నట్టు ఇటీవల పాటల్లో కూడా పస తగ్గిపోయిందని కొందరు సినిమా పండితులు నా మీద ఒక గుస గుసల ఉద్యమం ప్రారంభించారట. అయినా నిన్న "మనుషులు మారాలి"లోనూ, నేడు "దేశమంటే మనుషులోయ్"లోనూ నా పాటలు వేల సంఖ్యలో, లక్షల సంఖ్యలో జనం వింటూనే వున్నారు లెండి. అయితే (రామ ప్పంతులు చెప్పినట్టు) అది వేరే కథ.

"అనగనగా ఒక రాజు. ఆ రాజు కేడుగురు కొడుకులు. ఏడుగురు కొడుకులూ వేటకి వెళ్ళి ఏడు చేపల్ని పట్టారు, అన్న

దానిలో ఉన్న కథన శక్తి బస్సూ, దొంగా, జేబూ అన్నదానిలో ఉందా? లేదు. ఉం ఏ. వుండటానికి వీల్లేదు. ఏమో! వుండే ా! వరే చూదాం.

ఇవాళ 1970 అక్టోబరు 15వ ి. సమయం బాలభాస్కరుని లేత కిర లు ముదర బారుతున్న సమయం. మాం ళం వెళ్ళాలని బయలుదేరాను. పని ో గా మంచపల్లి పోస్టాఫీసులోకి వెళ్ళాను. రెండు ఉత్తరాలు వచ్చాయి. ఒకటి కార్డు, ఒకటి కవరు. కావలినుండి రమణారెడ్డి ారు వ్రాశారు కార్డు. రమణారెడ్డి అంటే సి మా నటుడు రమణారెడ్డి కాదు. ఇ వల ఏర్పడ్డ విప్లవ రచయితల సంఘ ర్య దర్శి. మీకు తెలిసే ఉండొచ్చు. నికి నేనే అధ్యక్షుణ్ని. కవితా సంక నం వేశాం. కథల సంపుటి వేస్తాం.

కవరు బెంగుళూరు నుంచి వచ్చింది. నా కవితలు కన్నడంలోకి అను ంచ డానికి లిఖితపూర్వకంగా అనుమతి ఇవ్వ వలసిందని కోరుతూ! (కవరు ి పక ముందే ఈ సంగతి ఎలా తెలిసింది అం దుకే ముందుగా కవరు చింపానని, త ్వాత ఉత్తరం చదివాననీ వ్రాయాలి. స్ట్రె ుట్ నెరేషన్‌కీ, ఫ్లాష్‌బ్లాక్ నెరేషన్‌కీ అ ్కడే వుంది తేడా) (వ్రాసినతని చిర ామా ఉత్తరం కాగితంలో ఉంది కాబట్టి కాగితం మడిచి జేబులో పెట్టుకొని కవరు ంపి పారేశాను. ఉత్తరం నాలుగు మ తలు.

రమణారెడ్డిగారి ఉత్తరం కూడా చదవ బోయావో లేదో, కోడంబాక్కం వెళ్ళే 12 బి. బస్సు కదల బోతోంది. ొంద రగా బస్సెక్కాను. కిటికీల వైపు ట్లన్నీ నిండిపోయాయి. కుడి వరసలో ధ్యని ఒకాయనకి ఎడం పక్క కూర్చు ్నను. కార్డు రెండుగా మడిచి కుడి బులో పెట్టాను. బెంగుళూరు వుత్తరం కూడా ఆ జేబులోనే ఉంది. బస్సు కదిలి ి.

ఎడం జేబులో డబ్బుంది. ఒక నూరు రూపాయల నోటూ, ఒక ఒకరూపాయి నోటూ, ఈ రాస్తున్న పెన్నూ కూడా ఆ జేబులోనే ఉంది.


కండక్టరు వచ్చాడు. రెండు నోట్లలో పెద్దది కార్డు మడతలో పెట్టి, రూపాయి నోటిచ్చి "మాంబళం పవర్ హౌస్" అన్నాను. "పవర్ హౌస్" అని మాత్రమే అంటే కోడంబాక్కం పవర్‌హౌస్ టిక్కెట్టిచ్చే ప్రమాదముంది.

కండక్టరు మొదట టిక్కెట్టూ, తర్వాత చిల్లరా యిచ్చాడు. టిక్కెట్టూ, చిల్లరా ఎడం జేబులోనూ, కార్డు (మడతలో నూరు రూపాయల నోటుతోసహా) కుడి జేబులోను పెట్టుకున్నాను. ఇదంతా నా ముందు రెండు మూడడుగుల దూరంలో నిలుచున్న ఒక మనిషి చూస్తున్నాడని అప్పుడు నాకు తెలియదు. ఏదో నోటు దాచానేగాని నూరు రూపాయల నోటని అతనికి తెలియదేమో! ఎంచేతంటే అదీ రెండుగా మడిచి వుంది.

బస్సు పోతోంది.

స్టాపుల వద్ద ఎక్కేవాళ్లెక్కుతూ వుంటే దిగేవాళ్ళు దిగిపోతున్నారు.

రమణారెడ్డిగారి ఉత్తరం చదువుదా మనుకున్నాను. అలా చేసినా బాగుండును. లేదా ఎడమ వైపు పెన్ను కుడి వైపుకి మార్చుకున్నా బాగుండును. జేబుకి సీలు




వేసినట్టయి, డబ్బు సురక్షితంగా వుండేది.

మాంబళం వెళ్ళాక సావకాశంగా రమణారెడ్డిగారి వుత్తరం చదువుకో వచ్చులే అనుకున్నాను. రాసింది కార్డే అయినా బరువయిన విషయా లున్నా యందులో. ఆఫ్రో-ఏషియన్ సభలు, అరసం, విరసం మొదలయినవి. (కార్డు చూసుకున్నపుడు అక్కడక్కడ కనబడ్డవి.

ఎదురుగుండా విండ్ స్క్రీన్ కింద తిరువళ్ళువర్ పటమూ దాని పక్క తిరు క్కురళ్ నుండి నీతి కురళ్ళూ వున్నాయి. "కరక్కాయ ముక్క, అరక్కాయ కుక్క" అని కూడబలుక్కుంటూ చది వాను. నాకు అరవ అక్షరాలు చదవడం అంత బాగా రాదు. ఎప్పుడేనా సొంతంగా గానీ, గురుముఖతాగాని చదువుకుంటేనా? పొద్దు ణ్నించి సాయంత్రందాకా ప్రతీ గోడ మీదా కనిపించే అరవ పోస్టర్లని ఇరవయి సంవత్సరాలనించీ చూస్తుండటంవల్ల ఆ మాత్రమేనా చదవగలిగాను. కాని నేను చదివింది టైటు కాదని నాకే తెలుసు, అర్థం కాకపోయినా, అవేవో గొప్ప నీతి వాక్యాలని కూడా తెలుసు.

ఆళ్వారుపేటకి యివతలి బస్టాపువద్ద బస్సాగింది. కండక్టరు ఈల వేస్తే కది లింది. మళ్ళీ రెండీలలు వేస్తే ఆగింది

ఏమిటని వెనక్కి చూశాను. ఆ చూడడం అవకాశం చూసుకొని జేబుదొంగ నూరు రూపాయల నోటుతోసహా కార్డ్ లాగేశాడు.

కాని అదినేనుచూడలేదనుకున్నాడు.కాని చూశాను. చూశాను అనడంకన్నా ఫీలయ్యాను అంటేకరెక్టు. జరిగిందేమిటంటే బస్సుబయల్దేరుతుండగా ఒక కుక్క లోపలికొచ్చింది. అందుకూ రెండీలలు. అందరూ కుక్కను తరిమేశారు. బస్సులో కుక్కలకి ప్రవేశం లేదని పాపం ఆ కుక్కకేం తెలుసు!

జేబు చూసుకున్నాను. కాగితం ఉంది కాని కార్డు లేదు. రెండో జేబు తడుముకున్నాను. అందులోనూ లేదు. నిలబడి పంట్లాం జేబులు చూసుకున్నాను. కనపడ లేదు. ఒక జేబులో సిగరెట్ పెట్టె, ఇంకో దానిలో అగ్గిపెట్టె ఉన్నాయి. ముందుకు దూకాను. అటునాకు వీపు చూపుతూ నిలబడి చున్న వాడిని ఇటు నావైపు త్రిప్పాను. "మర్యాదగా యిచ్చెయ్!" అన్నాను, అరవంలో. "ఎన్నా?" అన్నాడు వాడు. "ఎన్నా ఎన్న? ఎన్న కార్డు" అన్నాను.

"నాకు ఒకటీ తెలియదు" అన్నాడు అరవంలో, కళ్ళల్లో కొంచెం భయంతో!

అప్పుడునాకుహఠాత్తుగా స్ఫురించింది. అప్పుడే వీడు దాన్ని మరోడి కందించా డని! నేను జేబులు తడుముకున్న ఆ రెద్ది పాటి వ్యవధిలో!

"డ్రైవర్! స్టాప్ ది బస్" అని అరిచాను, డ్రైవరు బస్సాపలేదు. మద్రాసు బస్సు డ్రైవర్లు.కండక్టర్ల ఆజ్ఞలుమాత్రమే పాటిస్తారు.

"ఇదుగో చూడండయ్యా! ఈబస్సులో ఇద్దరు దొంగలున్నారు. ఒకడు నా జేబు కొట్టి ఇంకొకడి కిచ్చాడు, వాడూ ఇక్కడే ఉన్నాడు ఒకటి కాదు రెండుకాదు నూరు రూపాయలు." అని సుమారుగా అర్థం వచ్చే టట్లు అరవంలో అరుస్తున్నాను.

నూర్రూపాయ అన్న మాట విని డ్రైవరు బస్సు ఆపాడు.

"మర్యాదగా ఇచ్చెయ్యాలి. లేకుంటే అందర్నీ ఛెక్ చేస్తాను." అని హెచ్చరించాను. అరవంలో!

అప్పుడే ఒక కుర్రాడు ఎగ్జిట్ మెట్ల వద్ద నా కార్డు పడేసి, బస్సులోంచి దిగి పారిపోయాడు. "వాడే వాడే" అంటున్న నా తెలుగు నెవరూ ఖాతరు చెయ్యలేదు.

"ఓడిట్టా. ఓడిట్టా" అనేవాళ్లేగాని ఒక్కడూ బస్సు దిగలేదు.

కార్డు చూసుకున్నాను. కార్డుమాత్రమే. నోటు లేదు. వాడా "ఓడి"పోయాడు? నేనా?

"నీ దిక్కున్నచోట చెప్పుకో" అన్నట్లు అసలు దొంగ నావేపు చూస్తున్నాడు. ఆ చూపుల్లో వెనకటి భయంలేదు.

"నిజమా నూర్రూపా పోచ్చా?" అన్నాడు వాడు,

"వాయి ముడు" అన్నాను నేను.

బస్సు కదిలింది.

ఒక సాహితీపరుడు మరో సాహితీ పరుడికి వ్రాసిన ఉత్తరం నా చేతిలో మిగిలింది.

నాకు సంబంధించినంతవరకు ఈ కథ ముగిసింది.

కాని, ఆ తర్వాత ఏమయినట్లు?

వాస్తవానికి విడాకులిచ్చి కల్పనతో వ్యభిచరించడానికి కావలసినన్ని మార్గా లుంటాయి.

కాని వాస్తవాన్ని ఆధారం చేసుకుని కొన్ని ఊహాగానాలు మాత్రం చేస్తాను.

అరగంట తిరగకముందే తోడుదొంగ లిద్దరూ ఇదివరకే నిర్ణీతమైన సంకేత స్థలంలో కలుసుకున్నారు. వాళ్ళ మధ్య ఇంచు మించుగా ఇలా సంభాషణ సాగింది అరవంలో.

"ఏదిరా నా వాటా?"

"వెధవ బోడి పది రూపాయల్లో నీకో వాటా కూడాను. నా వాటా నాకు పోను, నిన్ను కాపాడినందుకు మరో అయిదో పదో అదనంగా నాకే నువ్వియ్యాలి."

"అందులో వున్నది పది రూపాయలేనా? నూర్రూపాయ లన్నాడు మరి ఆ పెద్ద మనిషి;"

"ఓ అంతా పెద్ద మనుషులే! ఎవరినీ నమ్మని వాడివి నువ్వేలా వాడిని నమ్మేవురా?"

ఇంకో ఊహాగానం. ఎల్లుండి వాళ్ళు కలుసుకుంటారు. ఈలోగా రెండోవాడు తన ప్రియురాలితో సరదాగా తిరిగేసి డబ్బంతా కరిగించేస్తాడు. అప్పుడూ అదే సంభాషణ!

లేదా, దొంగల్లోకూడా ఒక విశిష్టమైన నీతీ నిజాయితీ ఉంటాయి కాబట్టి. (అలా మన పెద్ద లంటారు కాబట్టి)

మరో ఊహాగానం!

సాయంకాలానికి అన్న దొంగని వెదుక్కుంటూ వెళ్ళాడు తమ్ముడు దొంగ!

"అన్నా! ఇంద తీసుకో నీ యాభై రూపాయలు! ఈ దోపిడీ వ్యవస్థలో, ఈ యెగుడు దిగుడు సమాజంలో చేసిన చేసిన కష్టాన్ని చెరి సగంగా పంచుకుంటున్న వాళ్ళం మన యిద్దరమే!" అంటూ అయిదు పది రూపాయల నోట్లిచ్చాడు అన్నగారికి తమ్ముడు.

అందుకే ఏనాడో అన్నాడు మహానుభావుడు తిరువళ్ళువార్: "కరక్కాయ ముక్క, అరక్కాయ కుక్క" అని. *

---

## అప్పారావువాచ:

నిరాశావాది దగ్గరే చేబదుళ్ళు చెయ్యండి. తిరిగి ఇస్తారని ఆశపెట్టుకోడు.